
ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్లు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

విజయపురి టౌన్ నూతన ఎస్ఐగా పి.సురేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నందికొండ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో గురువారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,రమావత్ మంగ్తానాయక్, బీఆర్ఎస్ నాయకులు రమావత్ మోహన్‌నాయక్,ఆదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 12 మే 2022

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.5	24.2
సూర్యాపేట	41.1	28.5
యాదాద్రిభువనగిరి	40.1	30.5

ఆగని సమ్మె.. సాగని పనులు

- 13వ రోజుకు చేరిన జీపీ కార్యదర్శుల నిరసన
- స్పందించని ప్రభుత్వం
- పంచాయతీల్లో కుంటుపడుతున్న అభివృద్ధి
- వసూలు కాని ఆస్తి, నల్లా పన్నులు
- పేరుకుపోతున్న దరఖాస్తులు
- ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం
- ఇబ్బందిపడుతున్న ప్రజలు
- డిమాండ్లు పరిష్కరించేవరకు విరమించేది లేదంటున్న సిబ్బంది

తమ సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విశేషం. కనీసం వారితో చర్చలు జరిపే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.



నవతెలంగాణ -నల్లగొండ

రాష్ట్ర వ్యాప్తంగా 9355, నల్లగొండ జిల్లాలో 730 మంది కార్యదర్శులు విధులు బహిష్కరించి సమ్మెలో ఉన్నారు. వీరి సమ్మెతో గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ పథకాల అమలులో ఇబ్బందులు ఎదురవ్వడంతో పాటు అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.కాగా, తెలంగాణ ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీలో కార్యదర్శి ఉండాలనే ఆలోచనతో 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేసింది. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి ప్రొబెషనరీ పీరియడ్ 2 సంవత్సరాలు, కాగా, వీరికి మాత్రం మూడేండ్ల గడువుతో విధుల్లోకి తీసుకున్నారు. ప్రొబెషనరీ సమయంలో ప్రతి నెలా రూ.15 వేలు ఇచ్చారు. 2021 ఏప్రిల్‌లో ప్రొబెషనరీ పిరియడ్ పూర్తి అయ్యే ఆరు మాసాల ముందు మరో సంవత్సరం ప్రొబెషనరీ పిరియడ్ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నాలుగేండ్ల పీరియడ్ 2022 ఏప్రిల్ 12తో పూర్తి కాగా రూ.15 వేలు ఉన్న హనరోరియం రూ.28,719 పెంచిన ప్రభుత్వం సర్వీసు రెగ్యులరైజ్ చేయడాన్ని విస్మరించింది.హనరోరియం పెంచి రెగ్యులరైజ్ చేసే విషయంలో ప్రభుత్వం సరైన నిర్ణయాన్ని ప్రకటించకపోవడంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. తమ సర్వీసును రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో గత నెల 13న కార్యదర్శులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఏప్రిల్ 27 వరకు ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్‌ను పరిష్కరించకుంటే నిరవదిక సమ్మెకు వెళతామని తెలిపారు. ఏప్రిల్ 13 నుంచి 27 వరకు ర్యాలీలు, నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతూ నిరసన కార్యక్రమాలు చేశారు. మంత్రులు కేటీఆర్‌ను, ఎర్రబెల్లి దయాకర్‌రావును, హరీషరావును పలువురు ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీరాజ్ కమిషనర్ వీరిని చర్చలకు పిలిచి సమ్మె చేయవద్దని కోరారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకుండా సమ్మె చేయవద్దని హెచ్చరించడంతో విధిలేని పరిస్థితిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు పూనుకున్నారు. 13 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరి గోడును ప్రభుత్వం పట్టించుకునే ప్రయత్నం సైతం చేయకపోవడం గమనార్హం.

పట్టించుకోని ప్రభుత్వం ముందుకు సాగని పనులు

జిల్లాలో 844 పంచాయతీల కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. సమ్మెలో 730 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉన్నారు. ప్రస్తుతం 844 పంచాయతీలకు కేవలం 114 మంది పర్మినెంట్ కార్యదర్శులు పని చేస్తున్నారు. ప్రతీ ఒక్కరికి రెండు, మూడు పంచాయతీల ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వడంతో ఏ గ్రామానికి సరైన విధంగా సేవలు అందించలేని దుస్థితి నెలకొంది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బర్త్, డెత్ సర్టిఫికెట్స్‌తో పాటు గ్రామాల్లో జరిగే ప్రతీ అభివృద్ధి కార్యక్రమాల బాధ్యతలు నిర్వహిస్తుంటారు. కరోనా సమయంలో వీరు కరోనా సర్వే విధులు, ప్రస్తుతం కంటి వెలుగు విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. వీరంతా విధులు బహిష్కరించి సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో పనులు ముందుకు సాగడం లేదు. కనీసం పారిశుధ్య కార్యక్రమాలు సైతం నిర్వహించలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ధాన్యం సేకరణ బాధ్యతలు సైతం కార్యదర్శులకు అప్పగించడంతో వీరి సమ్మె ఇబ్బందిగా మారింది. గ్రామాల్లో సర్పంచ్‌లు సైతం వీరి డిమాండ్ పరిష్కరించాలని సంఘీభావం తెలుపడం విశేషం. ప్రతిపక్షాల నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల వరకు మద్దతు లభిస్తున్నప్పటికీ ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం వెంటనే సమ్మె విరవింప చేయాలి. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంటనే క్రమ భర్తీకరించాలని కోరారు. 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్నారని నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రోహిబియేషన్ కాలం గత 2022 ఏప్రిల్ నాటికి పూర్తి అయిందని పేర్కొన్నారు. అయినా మరొక సంవత్సరం గడువు పెంచినప్పటికీ ఆ గడువు కూడా 11 ఏప్రిల్ 2023 తో పూర్తయిందన్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.

రెగ్యులరైజ్ చేసే వరకు వెనక్కు తగ్గేది లేదు
తంగేళ్ల ఉపేందర్ రెడ్డి. జేపీఎస్‌ల జిల్లా కోఆర్డినేటర్



తమ ప్రధాన డిమాండ్ అయిన సర్వీసు రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదు. చాలా డిపార్ట్‌మెంట్లలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ప్రభుత్వం పరీక్ష రాసి ఉద్యోగంలో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విస్మరించడం బాధాకరం. మా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడం లేదు. మేము సీఎంను కలిసేందుకు ప్రయత్నిస్తే అవకాశం ఇవ్వడం లేదు. మంత్రుల నుంచి స్పందన లేదు. మా సర్వీసు రెగ్యులరైజ్ చేస్తామని, మరణించిన కార్యదర్శుల కుటుంబాలకు రూ.20లక్షల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వాలి. ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగుతుంది.



రాబోయే ఎన్నికలు...
పార్టీలకు జీవన్మరణ సమస్య

- మనుగడ కోసం పార్టీల ఆరాటం
- బీజేపీని ఓడించడమే లక్ష్యం
- జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ -నల్లగొండ

రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకూ జీవన్మరణ సమస్యగా ఉన్నదని, అన్ని పార్టీలు మనుగడ కోసం ఆరాటం పడుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని దొడ్డి కోమరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ విస్తృత సమావేశం సయ్యద్ హాశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని ప్రజల మద్దతు కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాయని, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో వేగంగా రాజకీయాలు మార్పు చేసుకుంటున్నాయని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను వెలికి తీసి ఉద్యమాలు చేసి పార్టీ నిర్మాణ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఆయా పార్టీలు ఇస్తున్న హామీలు అమలుకు నోచుకునే విధంగా లేవని వాటిని ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కోరారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 100% అమలు చేయాలని అప్పుడే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. హామీల అమలు కోసం ప్రభుత్వం పై ఉద్యమాలతో ఒత్తిడి తీసుకొస్తున్నామని తెలిపారు. మోడీ మరోసారి అధికారులకు వస్తే ప్రజా సంపద కనుమరుగవుతుందని ఆరోపించారు ఒకే దేశం ఒకే మతం ఒకే పార్టీ విధానాన్ని అమలు చేయాలని మోడీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. మోడీ, అమిత్ షా..... ఆదాని అంబానీ.... ఆర్ఎస్ఎస్ తో దేశంలో త్రిబుల్ ఇంజన్ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. చాయ్ వాలా వాలా దేశాన్ని అమ్మేస్తున్నాడని ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. తొమిదేళ్ల కాలంలో ఆర్థికంగా దేశం వెనుకబడిపోయిందని అప్పోదేశంగా మారిపోయిందని వాపోయారు. మోడీకి సన్నిహితంగా ఉండే పార్టీలన్నీ ఇప్పుడు మోడీ విధానాలను నచ్చక దూరమవుతున్నారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలన్నీ మోడీకి వ్యతిరేకంగా ఏకమవుతున్నాయని వివరించారు. దేశంలో బీజేపీ కు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. మోడీని గద్దె దించే లక్ష్యంతో కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయని అందులో భాగంగానే ఆయా ప్రాంతీయ పార్టీలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, డి మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, సిహెచ్ లక్ష్మీనారాయణ, కూన్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ- నకిరేకల్

రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం మండలంలోని తాటికల్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం పేరుకపోవడం పట్ల ఆరా తీసిన కలెక్టర్ వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి వెనువెంటనే లారీలను కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డిఎం నాగేశ్వరరావు, అధికారులు ఉన్నారు.

సత్వరమే మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలి

చిట్యాలటౌన్: సత్వరమే మిల్లర్లు ధాన్యందిగుమతి చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అన్నారు. చిట్యాలలో గురువారం ఏఎంసి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని, మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేసి యాజమాన్యానికి వీలైనంత తొందరలో ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ జక్కార్తి శ్రీనివాసులు, సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం రిజర్వాయర్ నుండి వాడపర్తి కత్వను నింపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ



నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండల పరిధిలో బస్వాపురం రిజర్వాయర్ నుంచి సొక్ల తండా పరిధిలో తుమ్ము ఏర్పాటు చేసి, వాడపర్తిలోని అగా చెరువు నింపి, దాని ద్వారా వాడపర్థి కత్వా లోనికి నీళ్ళు నింపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా కోరారు. గురువారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సొక్లా తండాను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడపర్తి కత్వాను నిపండం ద్వారా భువనగిరి మండలము తోపాటు భువనగిరి టౌన్, బీబీనగర్ మండలం , వలిగొండ మండలం, ఆత్మకూరు, మోత్కూరు వరకు ఈ కత్వా ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉందన్నారు. రైతుల కోసం వెంటనే సోక్ల తండా నుండి వాడపర్తి కత్వా వరకు రైతులతో మాట్లాడి, కాలువను సర్వే చేసి , కాల్వను ప్రారంభించి , ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా, మండల కార్యదర్శ వర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్, మందల కమిటీ సభ్యులు పండాల మైసయ్య, మోటే ఎల్లయ్య, తెల్జూరి మాణిక్యం పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ చెడిదీపు పురుషోత్తం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య ఫౌండేషన్ తరపున 50 కిలో బియ్యం పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహేందర్ గౌడ్ బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరపాంద్రగం బల్లరాజ వీరయ్య పటేల్,, యాదగిరి పులి సత్తయ్య ,యువ నాయకులు నరేష్ యాదవ్ ,గ్రామ శాఖ కాసుల భాను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ-నల్లగొండరూరల్

ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకుఉచిత బీమా సౌకర్యం కల్పించడంతో పాటు అందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ మండలములోని కాకుల కొండారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే సందర్భంలో ఎలాంటి ప్రమాదం జరిగిన లేబర్ కార్డు లేకపోవడం మూలంగా నష్టపరిహారం రావడం లేదని ముఖ్యంగా శ్రమచేసి సమాజానికి బువ్వ పెడుతున్న వ్యవసాయ కార్మికులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నూటికి 80శాతంగా ఉన్న పేదలను వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టజీవులను ఎన్నికల అప్పుడు పావుల్లా వాడుకుంటున్న పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీలు పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వంరోజు కూలి రూ.272 ఎక్కడ కూడా రావడం లేదని వందకు మించి పడకపోవడం మూలంగా కూలీల శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని నిర్ణయించిన ప్రకారంగా మే నెల ఎండలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు తగిన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పనిచేస్తున్న చోట ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని చట్ట ఉద్దేశాన్ని నీరుగారుస్తూ కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనను విరమించుకోవాలని లేనిచో కూలీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ,మండల నాయకులు భూపాలు, సంఘం గ్రామ అధ్యక్షురాలు తండు పార్వతమ్మ కార్యదర్శి పాలకూరి రమేష్ నాయక్ ఎకులు వీరమల్ల రాములమ్మ, జనగాం పాపయ్య. కుడుతల యాదయ్య. యాశ బోయిన లింగమ్మ మామిడి బుచ్చిరెడ్డి, చెనగోని వెంకటేశ్వర్లు, వంగూరి రాధమ్మ ,బాకీ పుష్పమ్మలి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ర్యాంకర్ వైష్ణవిదేవికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఇంటర్ సెకండియర్ చదువుతూ ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 1000/991 మార్కులు సాధించి జిల్లా ర్యాంకును సాధించిన పట్టణానికి చెందిన పెయింటర్ సురేందర్ కుమార్తె వైష్ణవిదేవిని షిరిడిసాయి సమాజం ఆలయ కమిటీ గురువారం ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా షిరిడి సాయి సమాజం అధ్యక్షుడు త్రిపురమల్లఅంజయ్య, కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైష్ణవిదేవి కష్టపడి అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు.భవిష్యత్‌లో ఆమె చదువులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్, రామ్మోహన్‌రావు, ఆకుల రాము, కొత్త శ్రీనివాసరావు, రాచకొండ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్ల కోసం...ఆరాటం!



- విద్యార్థులకు 'కార్పొరేట్' వల
- అడ్మిషన్ల కోసం పలు ప్రైవెట్ కళాశాలల హడావుడి
- పీఆర్వోలు, ఉపాధ్యాయుల ద్వారా తల్లిదండ్రులకు ఫోన్లు
- ముందస్తుగా అడ్మిషన్లు చేసుకుంటే ఫీజులో రాయితీ అంటూ
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కళాశాలలు

నవతెలంగాణ-సూర్యాపేట

కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ల కోసం పడుతున్న హైరానా అంతా ఇంతా కాదు. అందులో పెరు మోసిన విద్యా సంస్థలు ముందు వరుసలో ఉన్నాయి.ఇంటర్, పది పరీక్షల ఫలితాలు రావడంతో అడ్మిషన్ల కోసం ఆరాటపడుతున్నాయి.విద్యా సామ్రాజ్యాన్ని తమ గుప్పిట పట్టి.. విద్యార్థులతో పాటు, తల్లింద్రులను మోసం చేస్తూ కొన్ని కార్పొరేట్ కళాశాలలు ఒక మాఫియా ముఠాగా తయారయ్యాయి.పారదర్శకంగా ఉండాల్సిన విద్యా సంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా.. అడిగే నాథుడు లేక పోవడం గమనార్హం. పదో తరగతి విద్యార్థుల సమాచారాలు, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి విద్యార్థులను తమ కాలేజీల్లో చేర్చుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి.ఇప్పుడైతే ఫీజుల్లో ఆఫర్లు ఉన్నాయంటూ ఆశ చూపుతున్నారు.నిబంధనల ప్రకారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు మాత్రమే విద్యార్థులను చేర్చుకోవాలి. కానీ ఆ నిబంధనలను కొన్ని కళాశాలలు పట్టించుకోవడం లేదు.

రాయితీ పేరుతో నమ్మబలుకుతూ....

పీఆర్వోలు, ఉపాధ్యాయులు పడుతున్న హైరానా...

ఉపాద్యాయులు, ఉద్యోగులు అప్పుడే తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. పదో తరగతి,ఇంటర్ విద్యార్థుల సమాచారం, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి వచ్చే విద్యా సంవత్సరంలో తమ కళాశాలల్లో విద్యా సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు అడ్మిషన్ల కోసం వల విసురుతున్నారు. క్రమంలో విద్యార్థులతో పాటు, తల్లి దండ్రులను పలు కమీషన్లకు ఆశ పేడుతున్న కొందరు ప్రభుత్వ, కళాశాలలు ఒక మాఫియా ముఠాగా ఏర్పడినట్లు తెలుస్తోంది.ప్రయివేట్ ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లోని పారదర్శకంగా ఉండాల్సిన విద్యార్థుల సమాచారాన్ని ప్రయివేట్ కళాశాలలకు చేరవేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే పలు మార్లు కళాశాలలు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి.కళాశాలల నుంచి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి తమ కళాశాలలో చేర్పించండి అంటూ కళాశాలలు అడ్మిషన్ల కోసం ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని ఇతర ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు కార్పొరేట్ కళాశాలు కమీషన్ల ఆశ చూపుతుండడంతో ఆయాప్రయివేట్ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థుల జాబితాలు, వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లను ఈ కళాశాలల యాజమాన్యాలకు అందిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలలను పటిష్టం చేసేందుకు కార్యాచరణ చేస్తున్నా.. ప్రయివేట్ కళాశాలల్లో అడ్మిషన్లు అయిపోయిన తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుండడం ఇబ్బందికరంగా మారింది.

ప్రయివేట్ కాలేజీల పీఆర్వోలు విద్యార్థుల అడ్మిషన్ల కోసం.. ఆరాటం !

విద్యార్థుల సమాచారాలు, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి విద్యార్థులను తమ కాలేజీల్లో చేర్చుకు నేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు అయితే ఫీజులో ఆఫర్లు ఉన్నాయంటూ ఆశ చూపుతున్నారు. నిబంధనల ప్రకారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు మాత్రమే విద్యార్థులను చేర్చుకోవాలి. కానీ ఆ నిబంధనలను హైదరాబాద్ లోని కార్పొరేట్ కళాశాలలు పట్టించుకోవడం లేదు.

కాసుల కోసం కక్కుర్తి తప్ప...

కాసుల కోసం కక్కుర్తి తప్ప..విద్యార్థుల బాగోగులు.. వారికి విద్యాబుద్ధులు చెప్పడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపని కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు వలవిసురుతున్నారు. పీఆర్వోలు, సూపరింటెండెంట్లతో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించడం, పిల్లలను తమ వైపునకు తిప్పుకొనేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొన్ని ప్రైవేటు కళాశాలలు సిబ్బందితోనే అడ్మిషన్లు బుక్ చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో పీఆర్వోలకు కమీషన్లు కూడా పోటీపడి పెంచుతున్నట్లు తెలుస్తోంది.ముందుగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థికి రూ.7 వేలు ఆఫర్ ఇవ్వడంతో పాటు, అడ్మిషన్లు రాయించే పీఆర్వోలు, ఉపాధ్యాయులకు ఒక్కో విద్యార్థికి రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు కమీషన్ అందిస్తున్నారు. అంతే కాదు ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్లు ఇస్తే అదే స్థాయిలో కమీషన్ కూడా పెంచుతామని ఆఫర్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది.అదేవిధంగాతల్లిదండ్రులను కలిసి తమ కాలేజీల్లో చదివితే ఎంఎస్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ నీట్ కోచింగ్ ఇస్తామని, సీటు గ్యారంటీ అని చెప్పి అడ్మిషన్లు చేయిస్తున్నారు.అయితే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎలాంటి కోచింగుల్లేకుండా కేవలం ఇంటర్ విద్యా బోధనే ఉండటంతో తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రయివేట్ కళాశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.దీంతో ప్రయివేట్ కాలేజీలకు ధీటుగా ఇంటర్ విద్యను బలోపేతం చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు..మాటలుగానే మిగులుతున్నాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందమైన భవనాలు, అన్ని అర్హతలున్న లెక్చరర్లు, ల్యాబ్లు, ఇతర సౌకర్యాలున్నా..ఇంజనీరింగ్, మెడికల్ కోచింగుల్లేకపోవడం కూడా ఇందుకు ఒక కారణంగా మారింది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నారబోయిన రవి ముదిరాజ్

నవతెలంగాణ- చండూర్

చండూర్ మండలంలోని గుండ్రపల్లి గ్రామ ఉప సర్పంచ్ కాసాల వెంకట్ రెడ్డికరుణ ల కుమారుడు గౌతమ్ రెడ్డి, గీతిక వివాహ వేడుకకు గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆ్ పార్టీ చండూర్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న , చొప్పరివారిగూడెం సర్పంచ్ వెంకన్న , చండూర్ మాజీ సర్పంచ్ కలిమికొండ జనార్దన్ , చండూర్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు తేలుకుంట్ల జానయ్య , చొల్లేడు ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య , మునుగోడు మండల యువజన నాయకులు జంగిలి నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

శుక్రవారం 12 మే 2022

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అన్నారు.గురువారం మండల లోని దుబ్బతండాలో కంటివెలుగు క్యాంపు ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్రగౌతమి,రాంసింగ్‌నాయక్, సర్పంచ్ ఇస్లావత్ చంద్రిలక్ష్మణ్‌నాయక్, వైద్యులు డాక్టర్ రసూల్, దేవ్‌నాయక్, రాణి, బికోజి,అంగన్వాడీ టీచర్ ఉషశ్రీ,ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు సైదమ్మ, ఉదయశ్రీ,రూప,పంచాయతీ కార్యదర్శి నిరంజన్, స్థానిక నాయకులు పిక్కు, సక్కు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ లక్ష్యం సాధించాలి



- కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి

నవ తెలంగాణ -కేతపల్లి

జిల్లాకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ టి వినయ్ క్రిష్ణా రెడ్డి అన్నారు.గురువారంకలెక్టర్ మడలంలోని ఇను పాముల గ్రామం లోని ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించారు. రైతులకు అందించుటకు సిద్ధముగా ఉన్న ఆయిల్ పామ్ మొక్కల వివరములను పతంజలి కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. 2023-24 ఏడాదికి జిల్లాకు కేటాయించిన 14,500 ఎకరముల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం సాధించాలని, డ్రిప్ పరికరములను సరైన సమయం లో రైతులకు అందించాలని, ఉద్యానశాఖ, పతంజలి కంపెనీ అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాల్లో మూడు ఆయిల్ పామ్ నర్సరీల ద్వారా 8.20 లక్షల మొక్కలను రైతులకు సరఫరా చేయుటకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ అధికారి జి. సంగీత లక్ష్మి, ఉద్యాన శాఖ అధికారులు రావుల విద్యసాగర్, రిషిత, తాసిల్దార్ ఎం మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం, పతంజలి ఫుడ్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

ఇనుపాముల గ్రామం లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని, నర్సరీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో అత్యంత సున్నితమైనది కళ్ళని, వయస్సు పైబడుతున్న, చూపు మందగిస్తున్న వారు అలక్ష్యం చేయక వెంటనే కంటి వెలుగు శిబిరాలలో ఉచితంగా నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలు చేసుకొని సరైన కళ్ళ జోడు వాడాలని అన్నారు.కంటి వెలుగు శిబిరం లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరు, రికార్డులను, కంటి అద్దాలు, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.

త్వరత గతిన ధాన్యంను కొనుగోలు చేయాలి

ధాన్యం కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

మునుగోడు:కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యమును కొనుగోలు చేయాలని నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని మునుగోడు ఊకోండి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు రైతులు , కొనుగోలు నిర్వాహకులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం వర్షానికి తలవకుండా ధాన్యమును వడ్లపట్టాలతో భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు . మెండల కేంద్రంలోని మురళి మనోహర , మల్లికార్జున రైస్ మిల్లులను పరిశీలించి ధాన్యం దిగుమతులలో నిర్లక్ష్యం వహించకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానులకు ఆదేశాలను జారీ చేశారు ఆయన వెంట మునుగోడు మండల తాసిల్దార్ కృష్ణారెడ్డి ,డిటిసిఎస్ విజయ తదితరులు ఉన్నారు.



అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-దేవరకొండ



అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల యాదయ్య,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పగడాల సైదులు,వార్డు సభ్యులు శివకృష్ణ,కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పగడాల జంగయ్య వీరితో పాటు 30మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,తక్కళ్లపల్లి ఎంపీటీసీ పోగాకు శ్రీశైలం,ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయి వేడుకలను పట్టణ ప్రజలు ప్రశాంతంగా జరుపుకో వాలని కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.బొడ్రాయి వేడుకల్లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మూడు రోజులపాటు నిరంతరం నీటిని సరఫరా చేస్తామన్నారు. వాటర్ సౌకర్యం లేని చోట వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తామని, 24 గంటల పాటు నిరంతరమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా చూస్తామన్నారు. ఈనెల 15,16,17వ తేదీల్లో మూడు రోజులు పాటు పట్టణంలో బెల్ట్‌షాప్‌లలో ఎక్కడ కూడా మద్యం విక్రయాలను జరపకూడదని తీర్మానించారన్నారు. పట్టణంలో వివిధ ప్రాంతాలలో భక్తులకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంధం సురేష్, వార్డు సభ్యులు బోడ సునీత యాదగిరి, ముడిగా శేఖర్‌యాదవ్, కొడిదాల వెంకటయ్య, తోటపల్లి సునీత శ్రీనివాస్ ,గుమ్మడవల్లి జనార్దన్,ఇస్లావత్ సునీత జోహార్, బొడిగె లక్ష్మి శ్రీ శంకర్ గౌడ్, వరికుప్పల సువర్ణ పాండు, మరియు గ్రామ కార్యదర్శి వీరబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఇంటర్ విద్యాఫలాలు



- డీఐఈఓ రమావత్ దస్రు నాయక్

నవతెలంగాణ -నార్కట్ పల్లి

అత్యంత ప్రతిభ కలిగిన,అనుభవజ్ఞులైన మేధావుల సారధ్యంలో బడుగు బలహీన వర్గాల, అన్ని వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య ఫలాలు అందించాలని లక్ష్యంతో నార్కట్ పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్ పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని పేర్కొన్నారు. ఈ క్రమంలో స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చొ రవతో నూతన ఇంటర్మీడియట్ కళాశాల మంజూరు అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నార్కట్ పల్లి ,కట్టంగూర్ చిట్యాల మండలాల విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం వేయ ప్రాసులకు గురవుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సిన పరిస్థితి ఉండేది అలాంటి దుర్భరమైన స్థితి నుంచి ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాల అందుబాటులోకి గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం వారి యొక్క భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచితంగా విద్యాబోధన, ,పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు స్కాలర్షిప్ సౌకర్యం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం కళాశాలలో ఎంపీసీ బైపీసీ, సీఈసీ, హెచ్ఇసి బాలికల కోసం ఎంపిహెచ్ డబ్ల్యు లతోపాటు ఎంఎల్‌టి వోకేషనల్ కోర్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థుల కోసం సకల సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నాం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ స్థానిక అధ్యాపకులు నడింపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ వెంకన్న ఉన్నారు.



పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ వరం

నవతెలంగాణ- నకిరేకల్

పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిలిచాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 136 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతీ పథకం వెనక ఓ మానవీయకోణం దాగి ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజల ముఖంలో ఆనందం చూడాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, తహసిల్దార్ ప్రసాద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు, ప్రజా ప్రతినిధలు పాల్గొన్నారు.



వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలకేంద్రంలోని భారతి గార్డెన్‌లో గురువారం జరిగిన కేశగోని పరమేష్ కుమారుని వివాహానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ పందుల యాదయ్య,మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్‌ఎంపీపీ కట్కూరి వెంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్, సర్పంచ్ నల్లయాదయ్య, కొంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

మహిళా వీవోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సీసీని సస్పెండ్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ

గత 25 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న మహిళ ఐకెపి వివో ఏల పట్ల దురుసుగా ప్రవర్తించి అసభ్యంగా మాట్లాడిన నాంపల్లి మండలం పెద్దాపురం సిసి నల్ల సత్యంపై కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.39 వందల వేతనంతో కుటుంబ పోషణ భారమై వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రజాస్వామ్య బద్ధంగా సమ్మె నోటీస్ ఇచ్చి 25 రోజులుగా సమ్మె చేస్తున్న వివో ఏలను సంఘ బంధాల బుక్స్ ఇవ్వమని సీసీ అడగగా తాము సమ్మెలో ఉన్నామని చెబితే మహిళలని చూడకుండా అసభ్యంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు.రాష్ట్రంలో 18 వేల మంది వివోఏలు మండుటెండల్లో సైతం కుటుంబాలను వదిలి తమ హక్కుల కోసం పోరాడుతున్నారని ఎక్కడ కూడా గ్రామ సంఘ సమావేశాలు కానీ రికార్డులు రాయడం కాని జరుగుతలేదని నాంపల్లి మండలంలో మాత్రం మహిళల పట్ల కనీస సానుభూతి లేకుండా చులకన భావనతో సీసీ సత్యం అహంకారంతో వ్యవహరిస్తున్నారని అన్నారు.ఎవరైనా తమ హక్కుల కోసం పోరాడుతుంటే సహకరించాల్సింది పోయి తోటి ఉద్యోగులనీ చూడకుండా ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ హక్కుల మీద దాడి చేయాలని చూస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని అన్నారు. దురుసుగా ప్రవర్తించిన సీసీ నల్ల సత్యం ను వెంటనే సస్పెండ్ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ



రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం రాష్ట్రంలో 14 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరధిక సమ్మెను గురువారం ఆర్డీఓ కార్యాలయం వద్ద జరుగుతున్న దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.అసెంబ్లీలో ప్రకటన చేసి, ఆ వెంటనే జూలై 17న జీవో నెంబర్ 26ను విడుదల చేశారని,అయినప్పటికీ వీరి రెగ్యులరైజేషన్ గురించి ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు డాక్టర్ వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి,ఎం.సిరాజ్‌ఖాన్, ముక్కాముల వెంకటయ్యగౌడ్, దొంతినేని వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవందర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామస్వామి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ లచ్చీరామ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కో ఆప్షన్‌సభ్యులు సాధిక్, కొర్రతండా సర్పంచ్ నర్యానాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమర్ కాశీం,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు వీవీఆర్, సుజిత్‌యాదవ్, ఎర్ర నగేష్, నేనావత్ కుమార్‌నాయక్ .సుభాష్, పంచాయతీ కార్యదర్శులు జయేందర్వెం,కటేష్ నవీన్, విజయ్, రాజేశ్వరి,కీర్తి, ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల ప్రొహిబేషన్ రద్దుచేసి, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్డీఓ కార్యాలయం ఎదుట జేపీఎస్‌ల సమ్మెకు వారు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.

మిర్యాలగూడ: తమను క్రమబద్ధీకరణ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గురువారం మిర్యాలగూడలో శాంతియుతంగా రాజీవ్‌గాంధీ చౌక్‌లో మనవహారం చేపట్టారు.కేసీఆర్ ఇచ్చిన హామీల ప్రకారం జూనియర్ కార్యదర్శులు వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు అప్పటివరకు సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఉపేందర్, సత్తిరెడ్డి, ఝాన్సీ, భిక్షంనాయక్, సాజిద్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రమేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ కలెక్టరేట్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె గురువారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన బీసీ సంఘం తరపున పూర్తి మద్దతును తెలుపుతూ అనంతరం మాట్లాడారు. జేపీఎస్ లలో ఎక్కువగా పేద, మధ్యతరగతికి చెందిన వారే ఉన్నారని వారి న్యాయమైన డిమాండ్ల ను వెంటనే పరిష్కారం చేయాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ సమ్మెకు బిజెపి సంపూర్ణ మద్దతును తెలిపింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఏడు బుల్లెట్ వాహనాలపై కేసు నమోదు

- వన్ టౌన్ సీఐ రౌతు గోపి

నవతెలంగాణ -నల్లగొండ

ఎస్పీ అపూర్వరావు సూచనల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం సౌండ్ పొల్యూషన్ చేసేటటువంటి వాహనాలపై నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ,ఏడు బుల్లెట్ వాహనాలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రౌతు గోపి తెలిపారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేయగా అవి మోడీపై చేసినటువంటి సైలెన్సర్స్ గా గుర్తించి ఆ వాహనం నడుపుతున్నటువంటి వ్యక్తులపై ఎం వి యాక్టివ్ ప్రకారంగా కేసు బుక్ చేసి సౌండ్ పొల్యూషన్ చేసేటటువంటి సైలాన్సర్స్ ను తొలగించి వాటి స్థానంలో కంపెనీ సైలెన్సర్ ఫిట్ చేయించి వాహన యజమానులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు.

డ్రయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీ 10వ వార్డు భువనగిరి రోడ్డులో ఇమ్మడి వెంకన్న ఇంటి నుండి కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి ఇంటి వరకు డ్రెయినేజీ నిర్మాణానికి మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి స్థానిక కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మెన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డ్రెయినేజీ సమస్య ఉందని స్థానిక కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ తెలిపారని అన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి సమస్య గురించి తెలపగా నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్టా పద్మా బోందయ్య, పలువురు బిఆర్ఎస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కూలీలు గరిష్ట వేతనం పొందేలా పనులు చేయాలి

- చేపల చెరువు పనులను పరిశీలించిన డీఆర్‌డీఓ

నవతెలంగాణ-మునుగోడు



ఉపాధి హామీ పనులలో కూలీలు గరిష్ట వేతనం పొందేలా పనులను చేయాలని డిఆర్ డి ఓ కాలిందిని ఉపాధి కూలీలకు సూచించారు గురువారం మండలంలోని సింగారం గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న చేపల కుంట పనులను పరిశీలించారు అనంతరం మండల ఎంపీడీవో కార్యాలయం లో రికార్డులను పరిశీలించి ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం విజయభాస్కర్ , ఏపీవో శ్రీనయ్య తదితరులు ఉన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

నల్గొండ:తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్‌అసోసియేషన్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లుజిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

16,17వ తేదీలలో మండలస్థాయి క్రీడాపోటీలు

మర్రిగూడ: ఈనెల 16,17వ తేదీలలో మర్రిగూడ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం ట్రోఫీ క్రీడలపోటలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు ఉన్నారు.గురువారం మర్రిగూడ మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అథ్లెటిక్స్, వాలీబాల్, కోకో, కబడ్డీ, పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అథ్లెటిక్స్‌లో స్త్రీలకు వంద మీటర్లు, పురుషులకు 400 మీటర్ల రన్నింగ్ పోటీలు ఉంటాయన్నారు.మండలంలోని ఆసక్తి గల 15 ఏండ్ల నుండి 36 ఏండ్లలోపు స్త్రీ, పురుషులు ఈనెల 15వతేదీ లోపు మర్రిగూడ మోడల్ స్కూల్ పీఈటీ నరేష్ వద్ద తమ జట్టు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ




నాగార్జునసాగర్:యువతను ప్రోత్సహించడానికి క్రికెట్ కిట్లు పంపిణీ చేసినట్లు పీఏఓ సూపరింటెండెంట్ మర్రిపూడి శ్రీనివాస్ రావు(ప్రెస్ శ్రీనివాస్) అన్నారు.నందికొండ పట్టణంలోని హిల్‌కాలనీలో గురువారం యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్‌నాయక్, ఆదాసు విక్రమ్,ఈఏ వాసుదేవరావు, వార్డెన్ శ్రీను, అనురాధా, పీఈటీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

15వ నుండి 17 వరకు సీఎం కప్ పోటీలు

నార్కట్‌పల్లి :ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 15నుండి 17 వ తేదీవరకు వరకు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల గ్రౌండ్ , నార్కట్ పల్లి నందు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదగిరి గౌడ్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూఈ క్రీడా పోటీలు మండల క్రీడా కమిటీ చైర్మన్ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ (100 %వీటిం% పరుగు పందెం షాట్ ఫుట్) ఆటలలో పోటీలు జరుగుతాయని చెప్పారు. 15 ఏండ్ల నుండి 36 ఏండ్ల లోపు గల యువతి ,యువకులు పాల్గొనాలని పేర్కొన్నారు. నేడు ఉదయం 11 గంటల ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు రామస్వామి, పిడి , జడ్పీహెచ్ఎస్ నార్కట్ పల్లి 8328384255. విజయ భాస్కర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీవో ఆఫీస్.9966288539 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వినతి

కట్టంగూర్ : గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతి కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో పోరెల్ల సునీతకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, పున్నంరాజు వెంకన్న గుడి గుంట్ల వెంకటయ్య కత్తుల రామలింగయ్య వేముల అంజయ్య పాల్గొన్నారు



మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-చివ్వెంల

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని డీఎఫ్ఓ సతీష్ అన్నారు.వల్లభాపురం నర్సరీనీ మంగళవారం కలెక్టర్ పరిశీలించి నర్సరీలో జర్మినేషన్ తక్కువ ఉండడంతో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సలహాలు తీసుకోవాలని ఆదేశించడంతో బుధవారం డీఎఫ్ఓ సతీష్, రేంజ్ ఆఫీసర్ నారాయణరావు నర్సరీని సందర్శించి సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీ, ఏపీఓ నాగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ దుర్గా భవాని, ఇన్‌చార్జి కార్యదర్శి దిలీప్, ఫీల్డ్అసిస్టెంట్ సుమలత, వాచర్స్, వనసేవక్ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఇమ్మడి సోమనర్సయ్య ఉమారాణి దంపతుల వివాహ మహోత్సవం సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని తిరుమల హిల్స్ సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు పద్మారెడ్డి, నరేష్ పాల్గొన్నారు.





100శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ 'ఫాతిమా'హైస్కూల్

నవతెలంగాణ-తిరుమలగిరి

బుధవారం ప్రకటించిన రాష్ట్ర ఎస్సెస్సీ బోర్డు ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మండలకేంద్రంలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల చైర్మెన్ డాక్టర్ బాలరాజు, సెక్రెటరీ స్లీవారాణి, ఏఓ ఆంటోని తెలిపారు.గురువారం ప్రతిబకనబరిచిన విద్యార్థులను వారు పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మెన్ బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయి కి ఎదగాలన్నారు.నిరంతరం కృషి, పట్టుదలతో ఏదైనా సాధించొచ్చుని కొనియాడారు.పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలోనే ఆలయాలు అభివృద్ధి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని రాజునాయక్ తండాలో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి, నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ఠమహోత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయాలు గ్రామాల అభివృద్ధిని పట్టించుకునే పాపాన పోలేదన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారన్నారు. అలాగే గ్రామాలలో బొడ్రాయి దేవాలయాల అభివృద్ధికి కూడా సహకరిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, తెలుగుదేశం సూర్యాపేట ఇన్‌చార్జి నాతాల రాంరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేణారెడ్డి,మాజీ ఎంపీపీ వీరన్న,ఎంపీపీ ధరావత్ కుమారిబాబు నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్రునాయక్, శ్రీనునాయక్, సోమ్లా, లచ్చిరాం, వెంకన్న రవీందర్, శంకర్,తాప్య, సైదా, రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో..

కంటివెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పేదల జీవితాల్లో కంటి వెలుగు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలకేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూముల శ్వేతసురేష్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మరాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్‌రఫీ, వైద్యాధికారులు శ్రీలేఖ, స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్ రాజు, శ్రీనివాసులు, మండల నాయకులు కొండ జానకిరాములు, గ్రామ అధ్యక్షుడు బీఆర్ఎస్ ఒగ్గు గోపి, ఏఎన్ఎంలు రాకేష్, వీరమ్మ, దుర్గభవాని అంగన్వాడీ టీచర్లు విజయ, సుజాత, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె లక్ష్మీనర్సయ్యాయాదవ్ అన్నారు. మండలకేంద్రంలోని వేల్పుచర్ల గ్రామంలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ, సర్పంచ్ ఖమ్మంపాటి కర్నాకర్, ఉపసర్పంచ్ మల్యాల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ నరేష్. డాక్టర్ మణిరత్నం,సీహెచ్.చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్ అతూకూరి వేణు పాల్గొన్నారు.



బీజేపీ మతతత్వ విధానాలకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-చిలుకూరు

బీజేపీ మతతత్వ విధానాలకు చరమగీతం పడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని కొండాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటికి ప్రజా చైతన్య పాదయాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు.దేశం, రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడి జరిగినా అక్కడ హిందూమతం పేరుతో, దేశరక్షణ పేరుతో ఓటర్లను రెచ్చగొట్టి బీజేపీ లబ్ధిపొందుతుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొండ కోటయ్య, ఎస్‌కె.సాహెబ్అలీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడియాలరాజు,కాంపాటి వెంకటయ్య, దొడ్డవెంకటయ్య, మాజీ సర్పంచులు సుల్తాన్ వెంకటేశ్వర్లు, రెమిడ్యాల జయసుధ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సందడి చేసిన బలగం సినిమా విలన్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో గురువారం జరిగిన వివాహ వేడుకకు బలగం సినిమా ఫైనాన్స్ విలన్ అజయ్‌గౌడ్ హాజరయ్యారు.అభిమానులతో సెల్ఫీలు దిగుతూ కాసేపు సందడి చేశారు.



కొండమీద గోపయ్య సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కొండమీద గోపయ్య సీపీఐ(ఎం)కు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని చెట్లముకుందపురం గ్రామానికి చెందిన కొండమీది గోపయ్య అనారోగ్యంతో మరణించగా గురువారం మృతుని కుటంబసభ్యులను ఆయన పరామర్శించారు.మృతదేహంపై పార్టీ జెండాను ఉంచి నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో ఎంపీపీ నెమ్మాదిభిక్షం, పీఏసీఎస్ చైర్మెన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు, రైసస మండల అధ్యక్షులు గుర్రం అమృతారెడ్డి, గోపి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, కొండ జానకిరాములు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుర్రంగోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, జానయ్య, గురవయ్య, కట్టెల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



రాచకొండ రంగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాటయోధులు, రాచకొండ రంగయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాచకొండ రంగయ్య వర్ధంతినుద్దేశించి ఆయన మాట్లాడారు.నాడు తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో రంగయ్య కీలక పాత్ర పోషించాడన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో అనేక గ్రామాలలో పార్టీ బలోపేతంలో ఆయన కృషి మరువలేనిదన్నారు.ఉద్యమప్రస్థానంలో వామపక్ష ఉగ్రవాదుల నుండి అనేక సవాళ్లను ఎదుర్కొని పార్టీని అగ్రభాగంలో నిలబెట్టడంలో రంగయ్య కీలకపాత్ర పోషించారన్నారు.చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా పేద ప్రజల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలు చేశారని తెలిపారు.నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి,జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నర్సింహారావు, చినపంగనర్సయ్య, నాయకులు షేక్ జహంగీర్,షేక్‌సైదులు,అర్వపల్లి లింగయ్య షేక్ ఇమామ్, రాచకొండ రంగయ్య కుమారుడు రాచకొండ భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు కొత్తమే కాదు

- జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉద్యమాలు కొత్తేమీ కాదని తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యాదర్శులను రెగ్యులరైజేషన్ చేయకుండా మొండిగా వ్యవహరిస్తే ఈ ఉద్యమానికి మద్దతుగా గ్రామాలను కదిలిస్తామని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హెచ్చరించారు.పంచాయితీ కార్యాదర్శులను బెదిరించి, తల్లితండ్రులపై ఒత్తిడి తెచ్చి బలవంతంగా ఉద్యోగులను చేరిపించడం సరైన చర్య కాదన్నారు. మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యాదర్శులు చేపట్టిన శాంతియుత ధర్నాలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు.పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులే లేకపోతే తెలంగాణ కు అవార్డులు వచ్చేవి కావన్నారు.గ్రామాలలో అనేక కార్యాక్రమలు అమలు చేసి జాతీయ స్థాయిలో ప్రభుత్వ ప్రతిష్టను పెంచింది పంచాయతీ కార్యాదర్శులేనన్నారు. జాతీయ స్థాయిలో దాదాపు 79 అవార్డులు తెలంగాణ కు వస్తే ఈ ఒక్క సంవత్సరమే 13అవార్డులు తెలంగాణ దక్కడానికి పంచాయతీ కార్యదర్శుల పనితన మేనన్నారు. ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పడంతోనే ఈ రోజు కాకపోయే రేపు రెగ్యులర్ అవుతుందని 13లక్షల మంది పరీక్ష రాస్తే 9వేల మంది ఎంపికయ్యారని తెలిపారు. కానీ ప్రభుత్వం జీవో నెంబర్ 26 తీసుకువచ్చి ప్రొహిబిషన్ పీరియడ్ పెంచిందన్నారు. ప్రొహిబిషన్ పీరియడ్ ముగిసిన జేపీఎస్ లను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం మాట తప్పిందని మండిపడ్డారు.అనంతరం వంటావార్పు కార్యాక్రమంలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యాక్రమంలో తెలంగాణ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుంట్ల ధర్మర్జున్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మంద్ర మల్లయ్య,గట్ల రమాశంకర్, బొమ్మగానివినయ్, యాకుబ్‌రెడ్డి, కంబాలపల్లి శ్రీను, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన కిరణ్, దున్నవిజయ్, జనరల్ సెక్రెటరీ నాగరాజు,అశోక్, బక్కయ్య,మధు మీడియా కన్వీనర్ సంతోష్,గోపి, జొన్నలగడ్డ సుధాకర్, సౌరిక, రజిత,ఉమ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి పల్లెల్లో కంఠమహేశ్వర దేవాలయాలు నిర్మించాలి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రతి పల్లెల్లో కంఠమహేశ్వర దేవాలయాలు నిర్మించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు. మండలపరిధిలోని దోసపహాడ్ గ్రామంలో కంఠమహేశ్వర సురమాంబ, వనయల్లమ్మ, వనమైసమ్మ దేవాలయాలనిర్మాణపనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర ఆలయం గ్రామంలో నిర్మించుకోవడం శుభసూచకమన్నారు.గుడి స్థలం కోసం మూడుగుంటల భూమిని ఇచ్చే ముందుకొచ్చిన సద్దల సుశీల యాదగిరి దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పందిరి సైదులు, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పొడిసెట్టి సైదులు, సొసైటీ అధ్యక్షులు అబ్బగాని కాశయ్య, మండలి జానిపాషా, గ్రామపెద్దలు కారింగుల సతీష్, పందిరి నాగయ్య, సద్దల మల్లయ్య, మాల్గొని సైదులు, సద్దల నగేష్, తిరుపతి, చంద్రయ్య, చనగాని లక్ష్మయ్య, సతీష్, తండు చంద్రు, భిక్షం, మేస్త్రి రమణయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కూలి లేదా రవాణా సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దూర ప్రాంతాలకు వెళ్లి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు అదనపు కూలి లేదా రవాణా చార్జీలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని దుపహాడ్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశాన్ని ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా పేదలు, వ్యవసాయ కార్మికులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేసి పార్లమెంటులో వామపక్ష పార్టీల ఎంపీల ఆందోళన ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరము ఉపాధి హామీ పనికి నిధులు కోత విధిస్తూ కొత్త కొత్త జీవోలను విడుదల చేస్తూ చట్టాన్నె నీరుగార్చేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. చట్ట ప్రారంభ దశలో కూలీల పని ప్రదేశంలో దగ్గర తాగడానికి మంచినీళ్లు, నీడ కోసం టెంటు, పని ప్రదేశంలో గాయపడితే మెడికల్ కిట్టు, చంటి పిల్లలను ఎత్తుకోవడానికి కూడా పని మనుషులు ఉండేవారని, రాను రాను వీటన్నింటినీ తగ్గించి కూలీలను ఉపాధి పనికి రాకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు.కూలీలకు రోజుకు రూ.272 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు మద్దెల బాలస్వామి, తురుక జనార్దన్, దొంగరి బజారయ్య, గోపగాని బాలయ్య, గుగ్గిళ్ళ విజయ్, మేకల సుధాకర్, దొంగరి అంజమ్మ, గుంజ సుమీల తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ సీఎస్ఆర్ నిధులతో వెంపటి అంగన్వాడీకి చేయూత



నవతెలంగాణ-తుంగతుర్తి

వెంపటి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రంలో చదివే ప్రీప్రైమరీ పిల్లలకు ఆడుతూ.. పాడుతూ... చదువు నేర్చుకునేలా తరగతి గది గోడలపై మంచిచిత్రాలు గీయించి, మొత్తం ఒక లక్షాపదివేల రూపాయల (రూ..1,10,000) విలువగల మాంటిస్సోరి కిడ్స్ మెటీరియల్, ఎల్ఈడీ టీవీ, ట్యాబ్,బుక్‌స్టాండ్స్ పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసిన ఎస్‌బీఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ మాట్లాడారు.మా సహకారం ఇంతమంది పిల్లలు ఉన్న ఈ అంగన్వాడీ కేంద్రానికి అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్రావమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రమీల, సర్పంచ్ పద్మాసత్యనారాయణగౌడ్, ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ సూర్యాపేట రీజనల్ సెక్రెటరీ మహేష్,తుంగతుర్తిఎస్‌బీఐ మేనేజర్ నాగరాజు, ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్స్ వసంత, స్వరూప, ఉమా పాల్గొన్నారు.



రాజకీయపార్టీలకు ఎన్నికల అవగాహనా సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికలకు సంబంధించిన సమాచారం తెలియజేయడం కోసం అవగాహన సమావేశం నిర్వహించినట్లు డీఏఓ, తహసీల్దార్ జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ తెలియజేసిన విధంగా ఒకే ఇంటిపై ఆరుగురు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న జాబితాను ఎన్నికల కమిషన్ ఇవ్వడం జరిగిందన్నారు.ఆ జాబితాను బీఎల్ఓకు అందించామన్నారు. ఆ జాబితా ప్రకారం ఉన్న ఇంట్లో ఓటర్లు నివాసం ఉంటున్నారా లేదా విచారణ చేసి నివేదిక సమర్పిస్తారన్నారు.ఇంటినెంబర్ తప్పు ఉన్నట్లయితే ఫామ్ 8 ని సమర్పించినట్లయితే సవరణ చేస్తామన్నారు.అన్ని రాజకీయ పార్టీలు బూత్‌ల ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాలకు రూ.4 లక్షల విలువైన చెక్కులు మంజూరయ్యాయి.మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. 60లక్షల సైన్యం ఉన్న పార్టీ కూడా ఇదేనన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉండడంతో పాటు ఉచితబీమా చేసి చనిపోతే ఆసరాగా ఉంటున్న పార్టీ కూడా ఇదేనన్నారు.సీఎం, పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల కృషి వల్ల టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిందని చెప్పారు.పార్టీకి కార్యకర్తలు కూడా అండగా ఉండాలన్నారు. కాగా కుటుంబసభ్యులు పార్టీకి,పార్టీ అధినేతలు కేసీఆర్‌కు, కేటీఆర్‌కు, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొగరు రమేష్, బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్,శ్యామ్‌సుందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కవిత,బీఆర్ఎస్ నాయకులు వీరు, మర్రిమోహన్, కాపర్తి మణికంఠకుమార్, తదితరులు పాల్గొన్నారు.



15 నుండి 36 ఏండ్లలోపు వారే క్రీడల్లో పాల్గొనాలి

నవతెలంగాణ-చింతలపాలెం

15 నుండి 36 ఏండ్లలోపు వారే క్రీడల్లో పాల్గొనాలని ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చీఫ్ మినిస్టర్ కప్ 2023 టోర్నమెంట్ లో భాగంగా 15 నుండి 36 సంవత్సరాల మధ్య వయసు కలిగిన యువతీయువకులకు వివిధ క్రీడల నందు చింతలపాలెం మండల స్థాయిలో మే 15 నుండి 17 వరకు పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె.శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, మండల విద్యాధకారి సైదానాయక్, ఎంపీఓ, వ్యాయామ ఉపాధ్యాయుడు చంపాలాల్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని భీమ్లాతండా గ్రామ పంచాయతీలో రైతులకు భూసార పరీక్షల వలన రైతులకు కలిగే ప్రయోజనాల గురించి ఐటీసీఎం.ఎస్.కె గ్రీన్ క్రాస్ ఎన్జీవో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పండు నాగరాజు రైతులకు వివరించారు.అలాగే రైతులకు జామాయిల్ మొక్కలు ఆగ్రో మోడల్ లు పెట్టుకునే విధానం గురించి రైతులకు అధిక ఆదాయం గురించి తెలియజేశారు.హార్టికల్చర్ మొక్కలు వాటి యొక్క లాభాలు గురించి వివరించి బీసీఐ బెటర్ కాటన్ ఇన్వెస్టివ్ పత్తిలో యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పించారు.ఆగ్రో మోడల్లో రైతులకు అధికలాభాలు రైతులకు ఎలా వస్తాయో వివరించారు.ఏప్రిల్,మే నెలలో భూసారపరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో గ్రామసర్పంచ్ హాముడా, ఉపసర్పంచ్ వికోజీనాయక్,గ్రీన్‌క్రాస్ ఎన్జీవో ప్రతినిధి ఎస్ఎంసీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, మండల కోఆర్డినేటర్ భూక్యా వెంకన్న,వార్డుసభ్యులు, మహిళలు గ్రామపెద్దలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

సీఎం కప్ క్రీడలను ఉత్సాహంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి క్రీడలను నిర్వహించినట్లు, జిల్లాస్థాయిలో 11, మండల స్థాయిలో ఐదు అంశాలలో 15 నుంచి 36 ఏండ్ల వయస్సుగల విభాగాలలో క్రీడల పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈనెల 15 నుంచి 17 వరకు కబడ్డీ, కోకో, వాలీబాల్ మహిళ, పురుషులకు ఫుట్బాల్ పురుషులకు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ పుష్ప, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ధారా సింగ్, హెడ్‌కానిస్టేబుల్ డానియల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎస్ఐని కలిసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-రాజాపేట

మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుధాకర్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ భూపతి శ్రీనివాస్, బీసీ యువజన సంఘం మండల నాయకులు నరుండ్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని టంగుటూరి గ్రామానికి చెందిన దూసరి అక్షిత పదవ తరగతి ఫలితాలలో 10జీపీఏ సాధించడంతో గురువారం గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసి అక్షిత తోపాటు తల్లిదండ్రులను కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యలో మరింత అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

సువిశాలమైన భవనాలు, క్రీడాస్థలాలు



- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు
- మౌలిక వసతులు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

నవతెలంగాణ - భువనగిరి

నేను రాను కొడుకో సర్కారు బడికి అనే నానుడి నుండి ప్రస్తుతం సర్కారు బడులవైపు తిరిగి ప్రజలు మొగ్గు చూపుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సువిశాలమైన భవనాలు, శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం కోసం క్రీడాస్థలాలు, క్రీడా సామగ్రి, అధ్యాపక బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు కలిగి ఉన్నాయి. మౌలిక వసతులు కలిగి ఉన్నాయి. తరగతి గదులు విద్యార్థులకు వెలుగు గాలి వచ్చే విధంగా ప్రభుత్వ నిబంధనల మేరకు కట్టడాలు ఉన్నాయి. జిల్లాలో 11 ప్రభుత్వ కళాశాలలు 30 మోడల్ కళాశాలలు, గురుకుల కళాశాలలు, కేవీజీబీ కళాశాలలో ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము 96 మంది కాంట్రాక్టు లెక్చరర్లను జిల్లా లోని నియామకాలను చేశారు. జిల్లా లోని ఆలేరు మినహా అన్ని కళాశాలలో క్రీడా స్థలాలు కలిగి ఉన్నాయి. అధునాతన సౌకర్యాలతో ల్యాబ్ లు, క్వాలిఫికేషన్ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారు. అత్యుత్తమమైన బోధన జరుగుతుండడంతో విద్యార్థులు గతంలో కంటే మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని భువనగిరిలో బాలికల జూనియర్ కళాశాలకు గతం కంటే డిమాండ్ పెరిగింది.

డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నాం
ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రోహిణి



జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల వసతులు సౌకర్యాల అధ్యాపకుల గురించి కలెక్టర్ ఆదేశాల మేరకు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నాం. విద్యార్థులలో విద్య పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా కృషి చేస్తున్నాం. ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు తలదన్నే విధంగా భవనాలు, తరగతి గదులు, క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకులను శాశ్వత ఉద్యోగులుగా నియామకం చేశారు. అన్ని కళాశాలలో స్వచ్ఛమైన మంచి నీటిని వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా అందిస్తున్నాం.

మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ
జిల్లా కార్యదర్శి వనం రాజు



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వము లేక స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు తమ నిధుల నుండి కేటాయింపులు చేయాలి. భువనగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుండి కేంద్రీయ విద్యాలయం నూతన భవనంలోకి తరలించాలని కోరారు. ఖాళీగా ఉన్నా అధ్యాపకులను భర్తి చేయ్యలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలకు కిటికీ అద్దాలు ఏర్పాటు చేయడంతో పాటు రంగులు వేయాలని కోరారు. జూనియర్ కళాశాల మధ్య స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలని కోరారు. పరీక ఫలితాలు మరింత పెరగాల్సిన అవసరం ఉంది.

అభివృద్ధే లక్ష్యం

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్



నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉమ్మడి రాచకొండ గ్రామపంచాయతీ పరిధిలో రూ.1.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.రాచకొండ గ్రామంలో రూ.25 లక్షలతో సిసి రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులకు,రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా,కడిలబావి తండాలోరూ.25 లక్షలతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులకు,తుంబావి తండాలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.వెంకంబావి తండాలోరూ.25 లక్షలతో సీసీ రోడ్లు, 20 లక్షలతో మురికి కాల్వల నిర్మాణం పనులు, రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం రాచకొండ మహా శివాలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. తూం బాయి తండలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించారు.మహమ్మదాబాద్ గ్రామ పరిధిలో సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్,పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,ఎంపీటీసీ శివరాత్రి కవిత సాగర్,సర్పంచులు, ఎంపీటీసీలు,మన్నే ఇంద్రసేనారెడ్డి,పల్లె గోవర్ధన్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, పద్మ శాలి యువజన నాయకులు సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మండల కేంద్రంలోని విఆర్ కళాశాల విజయకేతనం ఎగురవేశారు. ఎంపీసీ సెకండియర్ విభాగంలో, సిహెచ్ .మనీషా 986, ఏ మంజునాదు 983, హర్షిణి 980, దూది హుమారా 978, పి ఉష 977,బైపీసీ సెకండియర్ విభాగంలో సిహెచ్. భావన 986, పి. కవిత 967, జి ఉమారాణి 967, జి వైష్ణవి 967, సీఈసీ సెకండియర్ విభాగంలో జీ వైష్ణవి 972, సుమాయా తబుసం 965 మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను, ఎం. స్రవంతి 462,ఏ. అఖిల 462, పి. నికిత 461, బైపీసీ ఫస్ట్ ఇయర్ లో 440 గాను , డి. మానస 429, షహనాజ్ 413, సీఈసీ ఫస్టియర్ లో 500 మార్కులకు గాను , జి అశ్విని 424, ఎస్ కార్తీక్ 414, మార్కులు ,ఉత్తీర్ణత సాధించి కళాశాల ప్రతిష్ఠనుపెంపొందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాలాం అయ్యప్ప మాట్లాడుతూ కళాశాల కీర్తి ప్రతిష్టలు జిల్లా రాష్ట్రస్థాయిలో తీసుకువచ్చేందుకు కృషి చేసిన విద్యార్థులని , అధ్యాపకులకు , తల్లిదండ్రులను అభినందిస్తున్నామన్నారు.

కూలీలకు సకాలంలో వేతనం చెల్లించాలి



- అదనపు కలెక్టర్ దీపక్ తివారి
- జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రభుత్వ నిర్దేశిత రేటు ప్రకారం కనీస వేతనం పడే విధంగా కూలీలతో పని చేయించాలని, కూలీలకు సకాలంలో వేతనం చెల్లించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లతో గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కూలీలకు పనులు కల్పించాలని, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాలలో నిర్మించిన వైకుంఠధామాలలో నీరు, కరెంటు సౌకర్యం కల్పించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మురుగునీటి నిర్వహణపై అర్హత కలిగిన ఇళ్లకు ఇంకుడు గుంతలు నిర్మించాలని, ఓడిఎఫ్ కోసం అన్ని గ్రామాలలో మూడు రకాల వాల్ పెయింటింగ్ వేయాలన్నారు. ఇప్పటికే దేశంలో కెలా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక గ్రామాలు ఓడిఎఫ్ కింద డిక్లేర్ చేసినందున, సిబ్బందిని అభినందించారు. నీటిపారుదల శాఖ సమన్వయంతో సంపద వనాలలో భాగంగా మొక్కలు నాటుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్స్ జాయింట్ వెరిఫికేషన్ నిర్వహించి, అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. సీఎం కప్పు క్రీడల పోటీలు మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని మండలాలలో ఈ నెల 15 నుంచి 16 , 17 తేదీలలో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ, పశుసంవర్ధక శాఖ అధికారి కృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి యాదగిరి, జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, అసిస్టెంట్ ఇంజనీర్స్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ లు, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కన్సల్ టెంట్స్ పాల్గొన్నారు.



మూడో వార్డు ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

- పాపట్ల నరహరి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

పట్టణ పరిధిలోని మూడో వార్డు ప్రజలకు తాను నిరంతరం కష్టసుఖాల్లో అండగా ఉంటానని బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి తెలిపారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో బూడిది రామక్క అనే మహిళ చనిపోవడంతో వారి కుటుంబానికి రూ.5000 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే నా విది అన్నారు. ఇప్పటికే వార్డులోని కష్టసుఖాలు తెలుసుకుంటూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటూ ముందుకు సాగుతున్నానని వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బూడిది రాములు ,బూడిది భాష ,బూడిది అంజయ్య ,సోములు ,వెంకటేష్ ,శ్రీను మోత్కుపల్లి బిక్షపతి లక్ష్మయ్య ,రాజు ,శంకర్ ,గోపి నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

100శాతం విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

పట్టణ పరిధిలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు మండలంలో ప్రథమ స్థానం కూడా సాధించి మొదటి వరుసలో నిలిచారు.మొత్తం పాఠశాల నుండి 44 మంది విద్యార్థులు హాజరవగా 44 మంది ఉత్తీర్ణయ్యారు.9.8 సాధించి డి వైష్ణవి అనే విద్యార్థి మండల టాపర్ గా నిలిచారు.9.7తో కీర్తి ,వినీత ,ఎన్ మనీష్ లో మండల సెకండ్ టాపర్ గా ఉన్నారు. దీంతోపాటు 44 మంది విద్యార్థులు 7 ఆపైన గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఐ రామ్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి మండలంలో టాపర్ గా నిలవడం ఆనందంగా ఉందన్నారు.44 మందికి 44 మంది విద్యార్థులు 7 ఆపైన గ్రేడ్లు సాధించి పాఠశాల పేరును మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలబెట్టారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

మల్లేశం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -ఆలేరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత , ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ డిస్కబ్ రాష్ట్ర వాయిస్ చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలు, పీఏసీఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస చైర్మెన్ గ్యదపాక నాగరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణంరాజు, రేపాక స్వామి, దయ్యాల సంపత్, ఎమ్మె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి చేయూతనిచ్చిన సంఘమిత్ర

నవతెలంగాణ -ఆలేరు టౌన్



ఆలేరు పట్టణానికి చెందిన కుడికాల అతిథి నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి, సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు బొట్ల సంపత్, వారి ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకొని, అదితి చదువుకు సంఘమిత్ర సేవా సమితి ద్వారా సంవత్సరం పాటు ఫీజును, విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి శ్రీ రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ సమక్షంలో చెల్లించి విద్యార్థినికి బాసటగా నిలిచారు. కుటుంబానికి సహాయపడ్డారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బొట్ల సంపత్ మాట్లాడుతూ నాణ్యత కలిగిన చదువు పిల్లల ప్రథమ హక్కు అని , నిరుపేదలకు సహకారం అందించడం ఎంతో అవసరమన్నారు. సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సహాయ కార్యదర్శి కంతుల శంకర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు



- నియోజకవర్గంలో 13003 యూనిట్లు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. పశు సంవర్ధక శాఖ వారు 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పై గొల్ల, కుర్మల సహకార సొసైటీల సభ్యులకు అవగాహన సదస్సు లు గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్లు , వెటర్నరీ డాక్టర్ల సమక్షంలో సలహాలు సూచనలు ఇస్తూ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గొల్ల, కుర్మలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని అధికారులు కోరుతున్నారు. యూనిట్ కాస్టు 1,75,000 కాగా, సబ్సిడీ 1,31,250 రూపాయలు. ఇందులో లబ్ధిదారుని వాటా 43,750, రవాణా ఖర్చులకు 6500 , ఇన్సూరెన్స్ ?5,000, మెడిసిన్ ఖర్చులు 500 రూపాయలు, దాన కర్చు 3,500, గొర్రెల ఖర్చు 1,54 వేల రూపాయలు కేటాయించబడ్డాయి. నేను ఇట్లా వారిగా ఆలేరు ఒక వెయ్యి 542 యూనిట్లు కాగా , గ్రాంటెడ్ 930, బ్యాలెన్స్ 612, ఆత్మకూర్ (ఎ%శీ%)1588, యూనిట్లు కాగా గ్రాంటెడ్ 848 బ్యాలెన్స్ 740,బొమ్మలరామారం 1148 యూనిట్లు కాగా , గ్రాంటెడ్ 655, బ్యాలెన్స్ 493 యూనిట్లు, మోట కొండూరు 1390 యూనిట్లు కాగా గ్రాంటెడ్ 805, బ్యాలెన్స్ 585 , రాజపేట 1648 యూనిట్లు కాగా గ్రాంటెడ్ 863,బ్యాలెన్స్ 785 , తుర్కపల్లి 1367 యూనిట్లు కాగా గ్రాంటెడ్ 790, బ్యాలెన్స్ 572 , గుండాల 2163 యూనిట్లు కాగా గ్రాంటెడ్ 1233, బ్యాలెన్స్ 920, యాదగిరిగుట్ట 2157 కాగా గ్రాంటెడ్ 1269, బ్యాలెన్స్ 888 గ రాష్ట్ర సామర్థక వెటర్నరీ అధికారులు నిర్ధారించారు.నియోజకవర్గంలో మొత్తం యూనిట్లు 13003 కాగా గ్రాంటెడ్ 7 393, బ్యాలెన్స్ 5610 పశుసంవర్ధక శాఖ లెక్కల ప్రకారం తెలుస్తోంది.

గొర్ల పంపిణీ బృహత్తర పథకం
రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వృత్తిదారుల కోసం తీసుకొచ్చిన గొర్ల పంపిణీ పథకం బృహత్తరమైనది. గొర్రెల సంపదను పెంచడానికి , గొర్ల కాపరుల ఆదాయం పెంచడానికి, గొర్రెల పెంపకం, పంపిణీ పథకానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువతకు జీవనాధారం కల్పిస్తుంది.గొర్ల కాపర్లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గొర్ల కాపరులకు, పశుసంవర్ధక అధికారులు ,వెటర్నరీ డాక్టర్లు, గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్లు, గొర్రెల పంపిణీ పథకంపై రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నారు.అవగాహన కల్పిస్తున్నారు.

16, 17 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలో సీఎం కప్ టోర్నీ క్రీడల నిర్వహణ కోసం గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సీఎం కప్ క్రీడల కమిటీ అధ్యక్షులు భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 16 17 వ తేదీలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు భువనగిరి లోని స్థానిక ఇండోర్ స్టేడియం లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్ స్త్రీలు, వాలీబాల్ స్త్రీ, పురుషులు , కబడ్డీ స్త్రీ, పురుషులు, ఖో,ఖో స్త్రీ, పురుషులు 15 సంవత్సరాల నుంచి 36 ఏండ్ల లోపు కలవారు ఉండాలని తెలిపారు. 15వ తేదీలోపు తమ ఎంట్రీలను బి బాలకిషన్ పిడి 98480 76876, మున్సిపాలిటీ పరిధిలో సాంబయ్య సీనియర్ అసిస్టెంట్ 99661 99333 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య, మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ జెడ్పి సిఈఓ బి శ్రీనివాసరావు, మండల క్రీడల కన్వీనర్ తహసీల్దార్ వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, సిఐ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో కారు బీభత్సం

- ముగ్గురికి తీవ్ర గాయాలు

భువనగిరి :మద్యం మత్తులో ఉన్న యువకులు అతివేగంగా కారును నడిపి చెట్టుకు ఢీ కొట్టిన సంఘటన గురువారం కలెక్టరేట్ సమీపంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ బోయిన్ పల్లికి చెందిన ముగ్గురు యువకులు కారులో యాదగిరిగుట్టలో జరుగు కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంలో మద్యం మత్తులో చెట్టును ఢీకొట్టగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

నవతెలంగాణ

25న జెన్ను సార్ రెండోవర్ధంతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఈనెల 25న సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు జెన్ను సార్ స్మారక స్థూపావిష్కరణ, గ్రంథాలయ ప్రారంభోత్సవం, రెండవ వర్ధంతి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు కోరారు.గురువారం మండలంలోని ఏపూరు గ్రామంలోని బస్టాండ్ వద్ద బహిరంగసభకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాటఆలడారు. ఈ సభకు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మదన్న, జైపీ.చలపతిరావు, టి.శ్రీనివాస్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, సామాజిక ఉద్యమకారిణి సంధ్య,వి.కోటేశ్వరరావు తదితరులు హాజరవుతున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే జిలేరు, అరుణోదయ జిల్లా కమిటీ సభ్యులు బోల్కా పవన్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి వీరబోయిన ఎర్రయ్య, గ్రామ కమిటీ సభ్యులు రవి గోపాల్, కుంటరవి, లింగయ్య, పీడీఎస్‌యూ డివిజన్ ఉపాధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీఎం కప్ క్రీడలను ఉత్సాహంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం కోరారు.మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సీఎం కప్ క్రీడల సన్నాహక సమావేశం తన అధ్యక్షతన నిర్వహించి ఆయన మాట్లాడారు.ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్బాల్ క్రీడలను స్త్రీ, పురుషులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో 15 నుంచి 36 సం.ల వయస్సు గలవారికి క్రీడాపోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లాస్థాయిలో క్రీడలకి ఎంపిక చేస్తారని అన్నారు. కాగా క్రీడా పోటీలలో పాల్గొన దల్చినవారు 14వ తేదీ సాయంత్రం లోగా 9849834839 ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్‌చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏపీవో రవి, ఏపీఎం నరేష్, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, నాయకులు అనంతుల శ్రీనివాస్, కొండా జానకి రాములు, కొండేటి సుధాకర్,పిఈటిలు శ్రీనివాస్, అశోక్, జానకి, పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని పొట్లపాడు గ్రామంలో గురువారం గ్రామ దేవత ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి వేద పండితులు ఇరువంటి వెంకటరమణశాస్త్రి, సత్యనారాయణ శాస్త్రి, రామయ్యశాస్త్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.గణేశుని హోమం జరిపి దేవాలయ నిర్మాణం పునాదిలో ప్రతిష్ఠించబోయే శిలా ప్రత్యేక పూజలు జరిపి భూమి పూజ అనంతరం శిలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామినేని పుష్పమ్మకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో దాతల సహకారంతో గుడి నిర్మాణం జరుగుతుందన్నారు.ఆలయానికి గుడి స్థల దాత నారాయణ సైదిరెడ్డి, గుడి నిర్మాణ దాత హిమకర్‌రెడ్డి, రాతి దొరవాజ జగన్‌రెడ్డి, గేట్లు గార్లపాటి వెంకటరెడ్డి, విగ్రహ దాత నారాయణ వినోదలు సహకారం అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకపోతుల సైదమ్మ సీతారాములు, మేకపోతులజానయ్య, కట్ల శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, సోషల్ మీడియా ఎల్లావుల నగేష్, సైదులు, ప్రవీణ, నాగరాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కల్యాణ కానుక పంపిణీ

వేములపల్లి : మండలంలోని రావులపెంట గ్రామంలో ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్‌రెడ్డి చేపట్టిన నూతన సేవ కార్యక్రమం శ్రీరామ కల్యాణ కానుకను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామంలో వివాహం చేసుకునే ప్రతిఒక్కరికి రూ.10 వేల విలువైన సామగ్రిని అందచేస్తున్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కుల, మత, పేద, ధనిక అనే బేధం లేకుండా రాజకీయాలకతీతంగా అందరూ ఉపయోగించుకోవాలన్నారు.గ్రామానికి చెందిన పజ్జూరి శ్రీను కుటుంబానికి శ్రీరామ కల్యాణకానుక అందచేశారు.ఈ కార్యక్రములో సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ తర్రి సైదులు, గ్రామశాఖ అధ్యక్షులు సందనబోయిన చంద్రయ్య, నాగిరెడ్డి,వార్డు సభ్యులు చీముల వెంకన్న, తరరికొప్పుల సైదులు,ఎస్సీసెల్ జిల్లా నాయకులు కత్తుల సైదులు, బీఆర్ఎస్ నాయకులు పిట్టలశ్రీను, వల్లపుదాస్ అజయ్,నంద్యాల రఘు, రాము, సైదులు, జంగిలి యల్లయ్య, సైదులు,తదితరులు పాలుగోన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

కేతెపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించాలని మ మల్టీపర్పస్ విధానము రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పలు రకాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం ఎంపీఓ గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల సుధీర్ గ్రామపంచాయతీ కార్మికులు సంఘ నాయకులు గండమళ్ళ ఆశీర్వాదం మాందా సైదులు పర్సనబోయిన భద్రయ్య మంద భద్రయ్య వంటలు లింగయ్య మరి జానయ్య పెరిక జ్యోతి శోభ రమణ నాగమణి తానిష్ కళ్యాణ బాబు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి పిట్ట రామిరెడ్డి తెలిపారు.కొద్దిరోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవధిక నిరసన కార్యక్రమం చేస్తున్న సంగతి విధితమే.గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. నాలుగేండ్ల కింద 9350 మందిని మూడేళ్ల కాంట్రాక్టు పద్ధతిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించారన్నారు.అవసరాన్ని బట్టి రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.మూడేండ్ల సర్వీస్‌కు అదనంగా ఒక ఏడాది సర్వీస్ పెంచి నాలుగేండ్లు పని పూర్తి చేసుకున్నారని తెలిపారు.వీరికి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.లేనిపక్షంలో పెద్దఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ



కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను బండ అమృతారెడ్డి గురువారం అభినందించారు. ప్రతి సంత్సరములాగే వీరికి పాఠశాల ప్రారంభించాక రూ 20000 నగదును అందిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో యంపీటీసీ కనుకు అంజయ్య, బి.ఆర్.ఎస్ మండల ప్రచార కార్యదర్శి బాషపాక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిర్దేపల్లిలో కంటివెలుగు వైద్య శిబిరం

చండూర్ : ఈనెల 11 నుండి17 వరకు శిర్దేపల్లిలో కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ మా రెడ్డి శ్రీదేవి నరసింహారెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురువారం ఆమె కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లెలింగయ్య, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ఆహ్వానం

మిర్యాలగూడ : ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్ కప్ 2023 పోటీలకు గ్రామీణ ప్రాంత క్రీడా కారుల నుంచి ఆహ్వానాలు కోరుతున్నట్లు ఎంపిడివో జ్యోతి లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలకు 15 నుండి 36 సంవత్సరాలు లోపు గల స్త్రీ పురుషులు ఫుట్-బాల్ క్రీడకు పురుష క్రీడాకారులు తమ పేర్లను 14వ తేదీ లోపు ఆయా గ్రామ పంచాయతీలలో లేదా ఎంపిడివో కార్యాలయం లో నమోదు చేసుకోవాలని కోరారు.

బలహీన వర్గాలకు విద్యను అందించిన పూలే

దేవరకొండ: దళిత,బడుగు బలహీన వర్గాలకు మహాత్మాజ్యోతిరావుపూలే విద్యను అందించారని బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు అన్నారు.గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, మాతంగి శ్రీను,తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎర్రఆంజనేయులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, అంకూరు శివ,పాల్గొన్నారు.

బీఎస్పీ అధికారంలోకి వస్తే అంతా పర్మినెంట్ ఉద్యోగులే

మిర్యాలగూడ : బీఎస్పీ అధికారానికి వస్తే అంతా పర్మినెంట్ ఉద్యోగులేనని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.రాజు అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నాలో ఉన్న జూనియర్ పంచాయత్ కార్యదర్శులకు మద్దతు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ నియామకాలు ఉండబోవని ఆయన సాధారణంగా ప్రొబేషనరీ పీరియడ్ రెండేండ్లే ఉంటుం దన్నారు.అనంతరం జేపీఎస్‌లు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్లి స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద ర్యాలీ నిర్వహించారు.

100 శాతం సాధించిన ఎస్వీ మోడల్ స్కూల్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని ఎస్వీ మోడల్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించార్ను.ఈ ఏడాది 28 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 28 మందిని విద్యార్థులు పాసయ్యారు.పాఠశాలకు చెందిన వంశీ 9.5 జీపీఎస్ సాధించి అగ్రగామిగా నిలిచారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

జేపీఎస్‌లు సమ్మె విరమించేందుకు సీఎం చొరవ చూపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె విరమించేందుకు సీఎం చంద్రశేఖర్‌రావు చొరవ చూపాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్ నాయక్ విజ్ఞపి చేశారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గాందేయ మార్గంలో శాంతియుతంగా కార్యదర్శులు దీక్షలు చేస్తుంటే విధుల్లో చేరకపోతే తొలిగిస్తామని హెచ్చరి ంచడం తగదన్నారు.హక్కుల సాధన కోసం ఉద్యోగులు దీక్షలు, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యంలో హక్కు అన్నారు.హక్కులు హరించాలనుకోవడం సరికాదన్నారు.పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జేపీఎస్‌లు విధుల్లో చేరకపోతే తొలిగిస్తామని తీసుకవచ్చిన జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జూనియర్ పంచాయతీ సెక్రటరీలను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శివ, రమేశ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.







టెన్త్ ఫలితాల్లో జీహెచ్ఎస్ జేబీఎస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- నల్లగొండ

పదవ తరగతి 2022- 23 పరీక్ష ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని మాధవ నగర్ జిహెచ్ఎస్ జేబీఎస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాల విద్యార్థులు ఎం ప్రసన్న 9.2 ఎం సిరి 8.8 జి నందిని 8.8 జిపిఏ లను సాధించడంతోపాటు వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థులు 10 గ్రేడ్లు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను స్థానిక కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్ అభినందిస్తూ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు డి ధర్మానాయక్, ఉపాధ్యాయుల బృందం కృషి ఫలితమే అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాలైన సౌకర్యాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు.

అనిశా వలలో...అవినీతి అధికారి

•ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా డిండి గ్రామ పంచాయతీ కార్యదర్శి గంజి శ్రవణ్‌కుమార్ రూ.10 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు.వివరాల్లోకెళ్తే..దేవరకొండ నియోజకవర్గం డిండి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, తాత్కాలిక ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న గంజి శ్రవణ్‌కుమార్ గురువారం ఏసీబీ వలకు చిక్కాడు.డిండి గ్రామానికి చెందిన భైరోజు శంకరయ్య, తండ్రి తిరుపతయ్య గతంలో ఎప్పుడో కొన్న ఫ్లాట్ తాలూకు డాక్యుమెంట్స్ లేకపోవడంతో ఆ డాక్యుమెంట్స్‌ల కోసమని పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్‌ను కలవడంతో రూ.15వేలు డిమాండ్ చేయగా కొద్దిరోజుల కింద శంకరాచారి రూ.5 వేలిచ్చాడు.మళ్ళీ ఇంకా రూ.10వేలు కావాలని పంచాయతీ కార్యదర్శి ఒత్తిడి చేయడంతో బాధితుడు శంకరాచారి ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు కాపుకాచి మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో బాధితుడు శంకరాచారి ఎంపీడీవో కార్యాలయంలో శ్రవణ్‌కుమార్‌కు డబ్బులిచ్చే క్రమంలో చాకచక్యంగా దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ బి.కృష్ణగౌడ్ మాట్లాడుతూ కేసు నమోదు చేసామని,దర్యాప్తు జరుగుతుందని నేడు ఏసీబీ స్పెషల్ కోర్టు నాంపల్లి హైదరాబాద్‌లో హాజరు పరుస్తామని తెలిపారు.1975 నుండి 1980 మధ్య భూమి యాజమాన్య పత్రాలు ఇవ్వాలని బాధితుడు శంకరాచారి పలు దఫాలుగా పంచాయతీ కార్యదర్శిని అడిగినా ఇవ్వనప్పటికీ బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.

తిప్పితిప్పి విసిగించారు:శంకరాచారి- కుమారుడు

భూమి యాజమాన్య పత్రాలు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని కోరగా తన తండ్రి శంకరాచారిని పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్ తిప్పితిప్పి విసిగించాడని తెలిపారు.ఊ అంటే ఇక్కడికి వస్తున్నావని ఆఫీసుకు వెళ్లి కలిసినా తన తండ్రిని మెడ పట్టుకొని పంచాయతీ కార్యదర్శి బయటికి నెట్టివేడు.విషయాన్ని చెబుతూ తన తండ్రి ఎంతో బాధపడ్డాడని ఆవేదన చెందారు.అనంతరం నేను వెళ్లి పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి దండం పెడతాను సార్... రికార్డులో ఏ పేరు ఉందో అదే మాకు ఇవ్వండి అని గురువారం ఉదయం ఫోన్‌లో సంప్రదించగా కలిసి డబ్బులు ఇచ్చి వెళ్లండి పత్రాలను సోమవారం ఇస్తాను.నాపై నమ్మకం లేదా అని పేర్కొన్నాడని తెలిపారు.దీంతో తాను ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిపారు.అధికారులు డబ్బున్న వారి దిక్కు మాట్లాడటం అన్యాయం. ఎప్పుడైనా న్యాయం.. న్యాయం తీరుగానే ఉండాలి. అధికారులు పేద ప్రజలకు న్యాయం చేయాలి అని కోరారు.

హల్దీ ఫంక్షన్‌లో ఆలేరు ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మోటకొండూర్

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు కంకల మల్లమ్మ కుమార్తె పెళ్లికూతురు శిరీష హల్దీ వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరీషను పెళ్లికూతురుని చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, ఎంపీటీసీ వన్నాల అంజిరెడ్డి, కో ఆప్షన్ బురాన్, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్, పార్టీ సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నాయకులు భూముల శ్రీనివాస్, నర్సింలు యాదవ్, మధు, లవన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కూలర్లు అందజేత

నవతెలంగాణ -అడ్డగుడూర్

తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది వేసవి కాలం కావడంతో కార్యాలయంలో ఇబ్బందికి గురవుతున్నామని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ దృష్టికి తీసుకురాగానే ఫౌండేషన్ చైర్మెన్‌తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ కూలర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ అనిల్ కుమార్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ - భువనగిరి

మంగళవారం ఆర్టీసీ బస్సులో సిద్దిపేట నుండి జగిత్యాల కు ప్రయాణిస్తున్న ముస్లిం విద్యార్థిని ను అసభ్యకర పదజాలంతో దూషించి కొట్టిన జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్ ను సర్వీస్ నుండి తొలగించాలని భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఎస్ఐ ముస్లిం అమ్మాయిని వెంట్రుకలు పట్టుకుని బస్సులో నుండి కిందపడేసి ప్రజలు చూస్తుండగానేఆమెను కొట్టి అందరి ముందు అవమానాపరచడం సర్వ సమాజం తలదించుకునే విషయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని పై దౌర్జన్యం చేసిన ఎస్ ఐ అనీల్ ను విధుల నుండి తొలగించి సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను రాష్ట్ర హోం మంత్రి మహేమూద్ అలీను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు అబెద్ అలీ, సలఉద్దీన్, ఇంతియాజ్, ముజీబ్, ఇస్తియాక్, బుర్హాన్, మునీర్, వాహేద్, షానూర్,రషీద్,మగ్బూల్ నేహాల్,సమీర్, జకేర్,ముజాహిద్, వసీమ్ అతహార్ పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఏర్పాటుకు కృషి

నవతెలంగాణ - భువనగిరిరూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు ధ్వజస్తంభం ఏర్పాటుకోసం భూపాలపల్లి లో అటవీ శాఖ అధికారుల అనుమతితో నారా వేప చెట్టు కు రూ.2,51,125 బ్యాంకులో చలానా, కటింగ్ ట్రాన్స్‌పోర్ట్ కు అదనంగా75,000/- రూపాయలు చెల్లించారు. ఈ సందర్భంగా పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి గోపురం నిర్మాణదాత రావి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం నిర్మాణానికి నా వంతుగా నిరంతరం శక్తి వంచన లేకుండా చేస్తున్నామన్నారు. గురువారం భూపాలపల్లి ఫారెస్ట్ డివిజన్ అధికారి కృష్ణ ప్రసాద్ తో దేవాలయానికి చేర్చేందుకు ధ్వజస్తంభం గుర్చి ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ సర్పంచ్ తో మాట్లాడారు. ఆయన వెంట వార్డు సభ్యులు ఎల్లంలవెంకటేష్ యాదవ్, గ్రామస్తుల సురు పంగనరసింహ, ఎల్లంల నరసింహ యాదవ్, వంగాల రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సంస్కృత తరగతులు

నవతెలంగాణ - ఆలేరుటౌన్

శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సంస్కృత భారతి, హైద్రాబాద్ వారిచే, ఈనెల తేది. 15, సోమవారం నుండి 19, శుక్రవారం వరకు 5 రోజులు సంస్కృతం తరగతులు విద్యార్థులకు నిర్వహించబడుతాయని శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ మండల కేంద్రంలో గురువారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రతిరోజు మధ్యాహ్నం 3.00 గంటలనుండి 6.00 గంటలవరకు 3 గంటలపాటు తరగతులు వుంటాయనిపేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ శ్రీరాకృవి 9948050608 సంప్రదించాలని కోరారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందింపు

నవతెలంగాణ-కోదాడరూరల్

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని వాసవి క్లబ్ రీజియన్ చైర్మెన్ జగని ప్రసాద్ అన్నారు.గురువారం పట్టణంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాసవి క్లబ్ సభ్యులకు నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు.నేటి యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు.ఓటమి విజయానికి నాంది అని, క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోదాడకు చెందిన యాద. జస్వంత్ అండ్ టీం, ద్వితీయ బహుమతి సూర్యాపేటకు చెందిన తొలకనూరి. కృష్ణమూర్తి అండ్ టీం, తృతీయ బహుమతి కోదాడకు చెందిన జగని ప్రసాద్ అండ్ టీంలు పోటీల్లో గెలిచి ఈనెల 28న విజయవాడలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగే పోటీలకు ఎంపికయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి శ్రీనివాసరావు,కోశాధికారి.వెంపటి ప్రసాద్,గరినే శ్రీధర్, జిల్లా గవర్నర్ వంగవీటి వెంకటగురుమూర్తి,ఐపీసీ చల్లా విజయశేఖర్,పైడిమర్రి సతీష్ దోగుపర్తి హైమావతి,జోన్ చైర్మెన్ చల్లా లక్ష్మీనర్సయ్య, రేపాల వెంకటబ్రహ్మజీ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా వీవోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సీసీని సస్పెండ్ చేయాలి

● ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి



మహిళా వీవోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పెద్దాపురం క్లస్టర్ ఐకెపి సీసీ నల్లసత్యంను సస్పెండ్ చేయాలని కోరుతూ మండలంలోని వీఓఏలు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ 25 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న మహిళ ఐకెపి వీఓఏల పట్ల దురుసుగా ప్రవర్తించి అసభ్యంగా మాట్లాడిన నాంపల్లి మండలం పెద్దాపురం క్లస్టర్ సీసీ నల్లసత్యంపై కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.3900 వేతనంతో కుటుంబపోషణ భారమై వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె నోటీస్ ఇచ్చి 25 రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏలను సంఘ బంధాల బుక్స్ ఇవ్వమని సీసీ అడగగా మేము సమ్మెలో ఉన్నామని చెబితే మహిళలని చూడకుండా అసై, వశే అని అసభ్యంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించాడన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 18 వేల మంది వీవోఏ లు మండుటెండల్లో సైతం కుటుంబాలను వదిలి తమ హక్కుల కోసం పోరాడుతున్నారని, ఎక్కడ కూడా గ్రామ సంఘ సమావేశాలు కానీ ,రికార్డులు రాయడం లేదన్నారు.కానీ నాంపల్లి మండలంలో మాత్రం మహిళల పట్ల కనీస సానుభూతి లేకుండా చులకనభావనతో సీసీ సత్యం అహంకారంతో వ్యవహరిస్తున్నారన్నారు.ఎవరైనా తమ హక్కుల కోసం పోరాడుతుంటే సహకరించాల్సింది పోయి తోటి ఉద్యోగులని చూడకుండా ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ హక్కుల మీద దాడి చేయాలని చూస్తే సీఐటీయూ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె.సైదాబేగం, ఎస్‌కె.ఫర్వానా, రోజారాణి, వెంకటమ్మ, భవాని, వసుమతి, భిక్షమమ్మ కళమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ- మోత్కూర్



ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల అణచివేత ధోరణి విడనాడి వారితో చర్చలు జరిపి సమ్మె విరమింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె విరమింపజేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం మూడేళ్ల ప్రొబేషన్ కాలం ముగిసినందున వారిని వెంటనే రెగ్యులర్ చేసి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దడిపల్లి ప్రభాకర్, వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ అన్నారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు గురువారం ఆయన మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుధాకర్ , జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మహేందర్, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, పల్లె సంతోష్ పాల్గొన్నారు.

9.5 సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ - ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు శర్బనాపురం గ్రామానికి సంబంధించిన కోటగిరి శ్రావణ్ సీత ఉదయశ్రీ పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత పొంది 9.5 మార్కులు సాధించిన సందర్భంగా గురువారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కూనపురి రాములు వర్ధంతి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉద్యమ నేత కునపురి రాములు 9వ వర్ధంతి సభ గురువారం దాసి రెడ్డి గూడెం గ్రామంలో కుటుంబ సభ్యుల సమక్షంలో, కళాబృంద ఆటపాటలతో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాములు చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాములు సతీమణి కూనపురి కవిత,పీఏసీఎస్ చైర్మెన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, మండల నాయకులు మొగిళ్ల శ్రీనివాస్, పడమటి మమతా నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, దేగల పాండరి, పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, గంగాధారి రాములు, పడమటి దామోదర్ రెడ్డి, మాద శంకర్ గౌడ్, పుట్ట వీరేష్, కొండూరు వెంకటేశం, ఎడవెల్లి శాంతి కుమార్ పాల్గొన్నారు

పదోతరగతి మండల టాపర్లకు సన్మానం

నవతెలంగాణ-మోత్కూరు

పదోతరగతి ఫలితాల్లో మోత్కూర్ మండల టాపర్లుగా నిలిచిన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జిబా, సంప్రీతలను గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి మండల టాపర్లుగా నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు మర్రి అనిల్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు కొప్పుల కరుణాకర్ రెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, జినుకల కనకయ్య, కారుపోతుల వెంకన్న, పట్టూరి అంజయ్య, అన్నెపు నర్సింహ, మెంట సురేష్, బందెల రవి, శ్రీనాథ్, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినం చేసుకోవాలి

నవతెలంగాణ -బీబీనగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్ అన్నారు, గురువారం నాడు మండలంలోని పడమటిసోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం చేయూతనిస్తూ ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, వైద్యాధికారి డాక్టర్. యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను సందర్శించిన ఒడిస్సా రాష్ట్రం ట్రైనీ అధికారులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఒడిస్సా రాష్ట్ర పరిపాలన విభాగానికి చెందిన 33 ట్రైనీ అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సందర్శించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. ఈ సందర్భంగా దాదాపు ఒక గంట సేపు కలెక్టర్ తో సమావేశమై పరిపాలన అంశాలపై చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ట్రైనీ అధికారులు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం , భువనగిరి కోటను సందర్శించారు.

వెంకట శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకట శ్రీనివాసునుగురువారం బీఆర్ఎస్ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యేలుగల అంజయ్య పోలీస్ స్టేషన్ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఎస్సై జి.వెంకట శ్రీనువాస్‌ను యువ మోర్చా అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దూడల నగేష్, మొరిగాడి పవన్, కుమ్మరిండ్ల రామకృష్ణ, తేరాల శంకర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆలేరు ఎస్ ఐ వెంకట శ్రీను ని మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యువ మోర్చా అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి దూడల నాగేష్, ఉపాధ్యక్షులు పవన్ సీనియర్ నాయకులు రామకృష్ణ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులకు హాజరైన ఉపసర్పంచ్‌లు

నవతెలంగాణ- ఆలేరురూరల్



రాజేంద్రనగర్ లోని ఎక్స్ రేషన్ ట్రైనింగ్ సెంటర్లో సర్పంచులు ఉప సర్పంచ్ లు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు తగిన ప్రణాళిక రూపొందించాలని మొదటిరోజు శిక్షణా కార్యక్రమానికి గురువారం మండలం నుండి ఉపసర్పంచులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రేపాక స్వామి టంగుటూరు సర్పంచ్ సమరసింహారెడ్డి మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ జిల్లా కార్యదర్శి మహేందర్ పెద్ద కందుకూర్ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



పట్టణ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో 10 లక్షల రూపాయల నిదులతో నూతన డ్రైనేజీ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ముందుకు సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బబ్బూరి మౌనిక శ్రీధర్, ముఖ్యర్ల మల్లేష్, తాళ్లపల్లి నాగరాజు ,కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,మాజీ వార్డు సభ్యులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి ,వార్డు ప్రజలు సృజన ,ప్రభాకర్ ,చంద్రయ్య ,నగేష్ పాల్గొన్నారు.